క్లుప్తంగా

డీఈ విచారణ



శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామంలో సోమవారం ఎస్సారెస్పీ ఉపకాలువను డీఈ కవిత పరిశీలించారు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందకుండా నలుగురు రైతులు ఉప కాలువను పూడ్చివేశారని ప్రజావాణిలో ఆడెపు నర్సయ్య అనే రైతు ఫిర్యాదు చేశాడు. విచారణ చేయాలని కలెక్టర్ డీఈ కవితను ఆదేశించారు. చివరి ఆయకట్టుకు సాగునీరు సరాఫరా అయ్యేలా కాలువలోని మట్టిని తొలగించాలని రైతులను డీఈ ఆదేశించారు.

సన్మానం



రాజిరెడ్డిని సన్మానిస్తున్న ఆరెపెల్లి మోహన్

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి ఆలయ చైర్మన్ కోరెం రాజిరెడ్డిని మాజీ ఎమ్మెల్యే ఆరెపెల్లి మోహన్ కేశవపట్నంలో సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నెలవేని బుచ్చయ్య, రాజేశం, తదితరులున్నారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంచినీటి బావి, పైప్‌లైన్ నిర్మాణంతో పాటు ప్రాకారం నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. ఆలయం అభివృద్ధికి కృషి రాజిరెడ్డికి సూచించారు.

నోట్‌పుస్తకాలు పంపిణీ



నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న తిరుమల

రామడుగు: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు సోమవారం గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే తాటివనంలోని సమ్మక్క–సారలమ్మ గద్దెల వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బొమ్మరవేని తిరుపతి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీను, పొన్నం మల్లేశం, బత్తిని లక్ష్మణ్, జవ్వాజీ అజయ్, గౌడ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ బాట



మాట్లాడుతున్న సీడీపీవో నర్సింగారాణి

గంగాధర: మండలంలోని కాచిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం అమ్మమాట అంగన్‌వాడీ బాటతో పాటు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. సీడీపీవో నర్సింగారాణి మాట్లాడుతూ.. మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలన్నారు. చిన్నారులతో పాటు గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రేణుక, కార్యదర్శి జ్యోతి, హెచ్‌ఎం శాంతకుమారి, అంగన్‌వాడీ టీచర్లు గౌతమి, హెల్పర్ సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామానికి చెందిన న్యాత అనిల్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. టాటా ఏఐఏ బీమా సంస్థ ప్రమాద బీమా పాలసీ ద్వారా రూ.38,19,129 చెక్కు మంజూరైంది. సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మృతుడి కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో ఏఐఏ టాటా లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణారెడ్డి, సంస్థ ప్రతినిధులు చంద్రశేఖర్, ఆదర్శ్, వీరాస్వామి, బాపురెడ్డి, రాజేందర్, వెంకటేష్, ఏజెంట్ రాకేశ్ పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

శంకరపట్నం: ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని బీజేపీజిల్లా ప్రధానకార్యదర్శి మాడ వెంకట్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని కేశవపట్నంలో సోమవారం రాత్రి బీజేపీ సంకల్పసభ నిర్వహించారు. కేంద్రంలో 11 ఏళ్ల బీజేపీ పాలన సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. నెరవేరని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, రానున్న స్థానిక ఎన్నికల్లో కాషాయం జెండా ఎగరవేయాలన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు అనిల్. సమ్మిరెడ్డి, సాగర్, శ్రీనివాస్, నరేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాగునీటి కోసం ఆందోళన



జమ్మికుంటరూరల్: వారం రోజులుగా తాగునీరు సరఫరా కావడం లేదని మండలంలోని మాచనపల్లి గ్రామంలో మహిళలు సోమవారం ఖాళీ బిందెలు, బకెట్లతో ఆందోళన చేపట్టారు. వారం రోజులుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని మిషన్ భగీరథ ఏఈ ప్రసాద్‌ను నిలదీశారు. తాగునీరు అందకపోవడానికి గల కారణాలు తెలుసుకొని, ప్రతిరోజు నీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటామని ఏఈ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఆరు నెలలుగా అందని డబ్బులు

నిరాశలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు



డాటా ఎంట్రీ చేస్తున్న నిరుద్యోగులు(ఫైల్)

శంకరపట్నం: గతేడాది నవంబర్, డిసెంబర్‌లో ఆర్థిక, రాజకీయ, సామాజిక, కులగణన సర్వే ను ఎంట్రీ చేసిన డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఆరుమాసాలైన డబ్బులు అందలేదు. శంకరపట్నం మండలంలో డాటా ఎంట్రీ చేసిన 50 మందికి డబ్బులు అందకపోవడంతో అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో రాజకీయ, ఆర్థిక, సామాజిక, కులగణనను ప్రభుత్వ ఉపాధ్యాయులతో చేయించింది, ఉపాధ్యాయులు చేసిన సర్వేను మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయంలో పనిచేస్తున్న డాటా ఎంట్రీ ఆపరేటర్లతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న నిరుద్యోగులతో చేత డాటా ఎంట్రీ చేయించారు. ఎక్కువ మంది బీటెక్, ఎంబీఏ చేసిన నిరుద్యోగులు సొంత ల్యాప్‌ట్యాప్‌లతో మండల పరిషత్‌కార్యాలయంలో నెల రోజుల పాటు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఒక్క కుటుంబం వివరాల నమోదుకు రూ.30 అందిస్తామని తెలిపిన అధికారులు ఆరుమాసాలైన నయాపైసా చెల్లించకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. డాటా ఎంట్రీ చేసిన నిరుద్యోగులకు ఒక్కొక్కరికి రూ.పదివేలపైన చెల్లించాల్సి ఉంది. మరోవైపు ఇటీవల రాజీవ్ యువవికాసం కోసం దరఖాస్తు చేసుకున్నారు. జూన్ 2 నుంచి రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిపొందుతామని ఆశించిన నిరుద్యోగులకు నిరాశే మిగిలింది. ప్రభుత్వం పథకాన్ని పెండింగ్‌లో పెట్టింది. ఇటు పథకానికి నోచుకోలేదని, అటు కులగణన సర్వేకు సుమారు రూ.ఐదు లక్షలు వరకు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని వాపోతున్నారు. ఇటీవల ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. యువత ఓవైపు డాటా ఎంట్రీ డబ్బులు, మరోవైపు రాజీవ్ యువ వికాసం కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.

రెవెన్యూ సదస్సులు

రామడుగు: మండలంలోని గుండి గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సులో భూ సమస్యల పరిష్కారానికి 103 మంది దరఖాస్తులు అందించారని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వరీ, డిప్యూటీ తహసీల్దార్ అరుణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతులు భూసమస్యలను తహసీల్దార్ సురేఖకు వివరించారు. భూ సమస్యలు ఉన్న రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పార్థసారది, ఆర్ఐ ప్రత్యూష, సిబ్బంది పాల్గొన్నారు.

చిగురుమామిడి: భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను రెండు నెలల్లో పరిష్కరిస్తామని తహసీల్దార్ ఎం రమేశ్ తెలిపారు. మండలంలోని సుందరగిరి రైతు వేదికలో సోమవారం నిర్వహించిన సదస్సులో 140 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ స్వరూపారాణి, ఆర్ఐలు అరుణ్‌కుమార్, తారాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

జమ్మికుంటరూరల్ : మండలంలోని కోరపల్లి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు సోమవారం తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ భూ సమస్యలపై 242 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు సత్యనారాయణ, శంకర్, ఎంపీఎస్‌వో రమేష్, సర్వేయర్ మనోజ్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

కొడుకును ప్రభుత్వ బడిలో చేర్పించిన ఉపాధ్యాయుడు



అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జమ్మికుంట: ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన కుమారుడిని సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో చేర్పించాడు. భూపాలపల్లి జిల్లా పర్లపల్లి గ్రామంలో హిందీ పండిట్‌గా విధులు నిర్వహిస్తున్న భానోత్ సత్యజ్యోత్ కొడుకు బానోతు సుకాంత్‌ను తొమ్మిదో తరగతిలో చేర్పించగా టీచర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.



శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ గ్రామం తొమ్మిదో వార్డులోని మురుగు కాలువ చెత్తా, చెదారంతో నిండిపోయింది. గ్రామపంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. వర్షాకాలంలో దోమలు వృద్ధిచెంది రోగాల బారిన పడకముందే డ్రైనేజీని శుభ్రం చేయాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, మొలంగూర్ సెల్ నం : 9490126552

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి ఎంపిక పోటీలు

హుజూరాబాద్: క్రీడా పాఠశాలలో ప్రవేశం కోసం 18న పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని ఎంఈవో భూపతి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఎమ్మార్సీలో ఎంపిక పోటీల సన్నద్ధత కోసం వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. నాలుగో తరగతి చదువుతూ సెప్టెంబర్ 1, 2016 నుంచి 31 ఆగస్టు 2017 మధ్య జన్మించినవారు పోటీల్లో పాల్గొనాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు లాగిన్ రిజిస్ట్రేషన్ ఫాం, బోనాఫైడ్ సర్టిఫికెట్, ఐదు ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్‌లు వెంట తీసుకురావాలన్నారు.

ఇల్లందకుంట: మండలంలోని విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూళ్ల(కరీంనగర్, ఆదిలాబాద్, హైదరాబాద్ హకీంపేట్)లో ప్రవేశానికి 18న మండలంలోని సిరిసేడు హైస్కూల్‌లో ఎంపిక పోటీలు నిర్వహించనున్నామని ఎంఈఓ రాములు నాయక్ తెలిపారు. వివరాలకు మండల ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ బి. సత్యనారాయణను సంప్రదించాలన్నారు.

గంగాధర: మండలంలోని బాలబాలికలకు మండల స్థాయి ఎంపిక పోటీలు గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో 18న నిర్వహించనున్నట్లు ఎంఈవో ఏనుగు ప్రభాకర్‌రావు, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బాబు శ్రీనివాస్ తెలిపారు. నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనడానికి అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు 9441700892 నంబర్ సంప్రదించాలని పేర్కొన్నారు.

స్పందన ఆశ్రమం చేయూత

జమ్మికుంట: మున్సిపల్ పరిధి కొత్తపల్లిలోని స్పందన స్వచ్ఛంద సేవా అనాథ ఆశ్రమంలో నిరుపేద ఎల్లల(బాలురు)కు ఆశ్రయం కల్పించి ఉచిత విద్యా, వసతి, వైద్యం, దుస్తులతోపాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని నిర్వాహకులు గోపరాజు వీరస్వామి, శోభారాణి దంపతులు సోమవారం తెలిపారు. పదేళ్లలోపు పిల్లలను (బాలురు) మాత్రమే చేర్చుకుంటామని, ఒకటో తరగతి నుంచి ఉన్నత చదువులు అందిస్తామన్నారు. చదువుకు దూరమైన వారిని ఆశ్రమంలో చేర్పిస్తే చేయూతనిస్తామని తెలిపారు.

అదృశ్యం కేసు

జమ్మికుంట: పట్టణంలోని బంధువుల ఇంట్లో ఉంటున్న యువతి అదృశ్యం కాగా సోమవారం కేసు నమోదు చేశామని టౌన్ సీఐ ఎస్ రామకృష్ణ తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన యువతి (25) మూడు నెలలుగా బంధువుల ఇంట్లో ఉంటుంది. 14వ తేదీ నుంచి కనుపించకుండా పోయిందని, ఆచూకీ లభించకపోవడంతో యువతి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

బూతులు తిట్టిన వ్యక్తిపై...

అప్పు ఇచ్చిన వ్యక్తి బూతులు తిట్టడంతో మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడి సంఘటనలో కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. పట్టణానికి చెందిన పకిడే మణికంఠ సల్ల రాజమ్మ సమ్మయ్య వద్ద అప్పుగా తీసుకోగా సమ్మయ్య 13న మణికంఠ తల్లిని భూతులు తిట్టడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని వివరించారు.

వావిలాల పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ



మాట్లాడుతున్న డాక్టర్ చందు, తదితరులు

జమ్మికుంటరూరల్: రోగులకు సత్వర వైద్యసేవలు అందించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. చందు అన్నారు. సోమవారం మండలంలోని వావిలాల పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫార్మసీ రూం, ల్యాబ్ రికార్డులను పరిశీలించారు. ఎన్‌సీడీ హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ తదితర పరీక్షలు చేయాలని, లెప్రసీపై ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో సర్వే చేసి క్యాంపులు నిర్వహించి రక్త నమూనాలు సేకరించాలన్నారు. మంగళ, శుక్రవారాలు ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించాలని, పీహెచ్‌సీలో సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని, వర్షాకాలంలో వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్, హెల్త్ ఎడ్యుకేటర్, మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్ సదానందం, ఫార్మసిస్ట్ శ్రీధర్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే దృష్టిపెట్టాలి



మాట్లాడుతున్న జితేందర్ రెడ్డి, తదితరులు

తిమ్మాపూర్: ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని, సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాలని కొత్తపల్లి మాజీ సర్పంచ్ జితేందర్ రెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలో మాట్లాడారు. ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం పూర్తి సమాచారంతో పనిచేస్తే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. గ్రామాభివృద్ధి కోసం 18 అడుగుల రోడ్డును 30 అడుగులకు విస్తరణ చేశామని, కల్వర్టును సరిచేసి హైవేకు సులభంగా చేరుకునేలా అనుసంధానం చేశామని, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పీఏ మురళీధర్‌రెడ్డి, గ్రామానికి చెందిన మరో వ్యక్తితో కలిసి అభివృద్ధి పనులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అప్పటి సర్వేయర్ సమక్షంలోనే రోడ్డు అభివృద్ధి పనులు జరిగాయని, ఎలాంటి అక్రమాలకు తావులేదని స్పష్టం చేశారు. అనుచరుల అరాచకాలతోనే ఎమ్మెల్యేకు మంత్రి పదవి దక్కలేదని, ఇప్పటికైనా వారిని దూరం పెట్టాలని సూచించారు. గ్రామస్తుల ఆశీర్వాదంతో మూడు సార్లు సర్పంచ్‌గా ప్రజల శ్రేయస్సు కోసమే పాటుపడ్డానని, ఎవరికీ అన్యాయం చేయలేదన్నారు. ఎమ్మెల్యే ఆన్ వీల్స్ పేరిట తప్పుడు ఫిర్యాదులు సృష్టించి, గ్రామాభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేయవద్దని ఎమ్మెల్యే కవ్వంపల్లిని కోరారు.

ఐదుగురికి జరిమానా

చిగురుమామిడి: ఇసుక రవాణాకు పాల్పడిన మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఐదుగురికి సోమవారం కరీంనగర్ ఎక్సైజ్ కోర్టు మేజిస్ట్రేట్ జరిమానా విధించింది. బల్ల మధు, బురికి ప్రభాకర్, పల్లం నర్సయ్య, పైసా అజయ్, అంబిగల్ల వీరమ్మకు ఒక్కొక్కరికి రూ.ఎనిమిది వేల చొప్పున జరిమానా విధించారని ఎస్సై ఎస్. శ్రీనివాస్ తెలిపారు. జరిమానాతో పాటు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా రెండేసీ మొక్కలు నాటాలని ఆదేశించారని ఈమేరకు చిగురుమామిడి జెడ్పీపాఠశాల ఆవరణలో ఐదుగురితో మొక్కలు నాటించామన్నారు. అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలుంటాయన్నారు.

కార్యదర్శి సస్పెండ్

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి (గ్రేడ్–3) కె.అంజయ్యను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడంతో పంచాయతీరాజ్‌శాఖ అధికారులు విచారణ చేసి కలెక్టర్‌కు నివేదిక అందజేశారు. మూడు రోజుల క్రితం సస్పెండ్ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

తాళం వేసిన ఇంట్లో చోరీ

గన్నేరువరం: మండలంలోని చీమలకుంటపల్లె గ్రామానికి చెందిన బామండ్ల సరోజన ఇంట్లో చోరీ జరిగిందని ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. ఐదు రోజుల క్రితం సరోజన హైదరాబాద్‌లో ఉంటున్న కుమారుడు వద్దకు వెళ్లింది. ఆదివారం ఇంటికి చేరుకోగా ఇంటి తాళం పగలగొట్టి ఉందని, బీరువాలోని పావుతులం బంగారు చైన్, వెండి పట్టీలు, నగదు ఎత్తుకెళ్లారని బాధితురాలి ఫిర్యాదుతో సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

నారుమడిపై గడ్డి మందు స్ప్రే



శంకరపట్నం: నారుమడికి గడ్డి మందు పిచికారీ చేశారని మండలంలోని గుడాటిపల్లి గ్రామానికి చెందిన రైతుల అన్నాడి తిరుపతిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మూడెకరాల్లో నాటు వేసేందుకు నారుమడి పెంచుతున్నాడు. వారం రోజుల్లో పొలం సిద్ధం చేసుకుందామనేలోపు గిట్టని వ్యక్తి నారుమడిపై గడ్డి మందు స్ప్రే చేశాడని, వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను వేడుకున్నాడు.

అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో విద్యార్థుల సత్తా



మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

హుజూరాబాద్: ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకు కె.నీతు 468, పి. సహస్ర, వి.సంజన 467, ఆశ, చరుతారది, తనుశ్రీ, పి.యశశ్రీ 466 మార్కులు సాధించారు. బైపీసీలో 440 మార్కులకు ఎస్. నాగవిశిష్ట 438, ఏ. వైష్ణవి 437, ఆర్.శ్లేష 436, హజర సదాఫ్ 435 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో 500 మార్కుల కు వేణు, గోమతి 4394 మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ వేణుమాధవ్, డైరెక్టర్లు సీహెచ్ రాజేశ్వర్‌రెడ్డి, కె. తిరుపతిరెడ్డి, కె.ప్రవీణ్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి



హుజూరాబాద్: వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయశాఖ అధికారులు, రైతులు



చొప్పదండిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అధికారులు

చొప్పదండి: వానాకాలం సీజన్‌కు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా మారిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. పట్టణంలోని రైతు వేదికలో జరిగిన సీఎం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. రైతును రాజును చేసే ప్రయత్నంలో భాగంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తహసీల్దార్ నవీన్ కుమార్, ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్, పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, గుర్రం భూమారెడ్డి, ముద్దం తిరుపతిగౌడ్, మునిగాల చందు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

గన్నేరువరం: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని మాదాపూర్ రైతువేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సోమవారం సీఎ రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్, రైతు భరోసా వంటి పథకాలతో రైతులకు ప్రభుత్వం అన్నీ విధాలా అండగా ఉంటుందన్నారు. పంటల సాగుకు ఇబ్బంది లేకుండా రైతుభరోసా నిధులను సీఎం విడుదల చేశారని తెలిపారు. అనంతరం 23 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి భాగ్యలక్ష్మీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, ఏవో కిరణ్మయి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ, రవీందర్‌రెడ్డి, ఏఈవోలు, రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానకొండూర్‌రూరల్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుందని, దీనికి టోకెన్లు జారీ చేస్తున్నామని, ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వరలక్ష్మి, నాయకులు రవీందర్, ఓదెలు, సంపత్‌గౌడ్, సురేశ్, ఇర్ఫాన్, సంతోష్, కొమురయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో దిగుబడి

హుజూరాబాద్: సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు అధిక దిగుబడి సాధించాలని హుజూరాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత అన్నారు. వ్యవసాయశాఖ అమలు చేస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సిర్సపల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతులతో శాస్త్రవేత్తలు, అధికారులు మాట్లాడేలా వీడియో కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేశారు. సీఎం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీసీలో రైతులతో మాట్లాడి సందేశం అందించారు. అనంతరం వ్యవసాయశాఖ రాష్ట్ర అధికారులు, శాస్త్రవేత్తలు రైతులతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారి పొద్దుటురి సతీష్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి మంగళవారం వీసీ ద్వారా రైతులు సందేహాలను నివృత్తి చేసుకునేలా రైతు నేస్తం కార్యక్రమం ఉపయోపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం హుజూరాబాద్ చైర్మన్ కొండల్‌రెడ్డి, కార్యదర్శులు సంపత్, మంజుల, వ్యవసాయశాఖమార్కెట్ డైరెక్టర్ రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం, మెట్‌పల్లి, కాచాపూర్ రైతువేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో సీఎం ప్రసంగాన్ని తహసీల్దార్ సురేఖ, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్ వీక్షించారు. ఏవో వెంకటేశ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బస్వయ్య, రైతులు, ఏఈవోలు పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి, ఇందుర్తి రైతువేదికల్లో వీడియో కాన్ఫరెన్స్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగంతో ప్రారంభించారు. అధికారులు, రైతులు, మాజీ ప్రజాప్రతినిధులు సీఎం ప్రసంగాన్ని వీక్షించారు. మానకొండూర్ ఏడీఏ ఎస్ శ్రీధర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, తహసీల్దార్ ఎం రమేశ్, ఎంపీడీఓ మధుసూదన్, ఏవో రాజులునాయుడు, ఎంపీఓ రాజశేఖర్‌రెడ్డి, మంత్రి ఓఎస్‌డీ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈఓలు సాయి, అంజలి, సతీష్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన కేడీఆర్



కేటీఆర్‌తో కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి

తిమ్మాపూర్: ఈ ఫార్ములా కార్ రేసింగ్ కేసులో ఏసీబీ విచారణకు హాజరైన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను సోమవారం తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి తెలంగాణ భవన్‌లోకలిశారు. పార్టీ పిలుపుమేరకు నాయకులతో కలిసి తరలివెళ్లారు. కేటీఆర్ ఎలాంటి తప్పు చేయలేదని, కార్ రేసింగ్ ద్వారా హైదరాబాద్‌కు ప్రపంచ వ్యాప్తంగా పేరు వచ్చిందని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలన్నారు.